# సూర్యుడు తప్పిపోయాడు

—జె.లక్ష్మి

సగం భూభాగం పగలు, సగం భూభాగం రాత్రిగా విరాజిల్లుతున్న సమయంలో పగటి భాగం మీద హఠాత్తుగా వర్షం మొదలయింది.

రాత్రి భూభాగానికి ఆ రోజు అమావాస్య.

"హలో మూన్! హౌఆర్యూ?"

"ఇదిగో చూస్తున్నావుగా... ఇలా వున్నాను."

"వర్షం వస్తోంది. మీ ఇల్లు దారిలోనే కదాని ఇలా వచ్చాను. నీకే నయం నెలకొక లీవ్ అయినా దక్కుతుంది."

"నీకేం తక్కువ మహానుభావా! వానాకాలం వచ్చిందంటే హాయిగా ముసుగుతన్ని పడుకోవచ్చు. కదిపేవాళ్ళుండరు."

"ఆ ఛాన్స్ నీకొచ్చినా బాగుండేది. అంతఃపురంనిండా వున్న చుక్కల్లాంటి కాంతలతో కాలక్షేపం చేసేవాడివి. నాలాంటివాడి కెందుకు మిత్రమా?"

మైడియర్ సన్! బెంగపడి ఫీలవ్వకు, కన్నెపిల్ల కావాలంటే చెప్పు. దేవలోకం నిండా బోలెడంతమందివున్నారు. వేట ప్రారంభిద్దాం."

"అంత ఖాళీ మనకెక్కడిది?" నసిగాడు.

"అమాయక సూర్యం! మనం వెళ్ళటమెందుకు? 'ఇక్కడనుండి' వధువు కావలెను'అని పేపర్ ప్రకటన ఇచ్చామంటే డిటైల్స్ కుప్పలుతెప్పలుగా వచ్చిపడతాయి. అవి చూడ్డం నీకు కష్టంగా తోస్తే నేనూ హెల్ప్ చేస్తానులే!"

జీవితాన్ని పంచుకొనే భాగస్వామిని అలా కాగితాలద్వారా సెలెక్ట్ చేసుకోవడం నాకిష్టంలేదయ్యా!"సూటిగా చెప్పాడు సన్.

"ఆల్‌రైట్! అయితే పద ఇండియాకి ట్రైన్ ఎక్కేద్దాం"

* * * * * *

గోల్డెన్ ప్లస్ బ్లాంకెట్ మీద ఫుల్‌రెడ్ సూట్‌లో హుందాగా నడుస్తున్నాడు సన్.

ఆ ప్రక్కనే వెండి తాపడం మీద వైట్ డ్రెస్‌లో వెన్నెల, పాలు కలిపినంత మధురంగా ఉన్నాడు మూన్.

"మబ్బుల్లో తేలితేలి విసుగొచ్చింది. ఇలా రోడ్డు మైన నడుస్తుంటే ఎంత హాయిగావుందో!"తన్మయత్వంగా అన్నాడు మూన్.

"సిటీ అంతా రౌండేయడానికి ఎట్‌లీస్ట్ ఓ సైకిల్ అవసరమని నా అభిప్రాయం"వస్తుపోతున్న వెహికిల్స్ చూస్తూ సాలోచనగా అన్నాడు సన్.

"నా ఏడుగుర్రాల రంగుల రథం కన్నా ఈ రెండుచక్రాలబండే ఎంతో బావుంది" ముచ్చటపడిపోయి అద్దె సైకిల్ సీటెక్కి, మూన్‌ని క్యారేజి మీద కూర్చోమని, హుషారుగా తొక్కుతున్న సన్ అనందానికి బ్రేక్ వేస్తూ 'పోలీసు' వచ్చాడు.

"పద పోలీస్‌స్టేషన్‌కి!" గదమాయించాడు పోలీసు.

"ఎందుకు?" అమాయకంగా అడిగాడు మూన్.

"సైకిల్ రాంగ్ రూటులో పోతోంది" లాఠీ పైకి లేపాడు పోలీస్.

"ఇంత చిన్న కారణానికి స్టేషన్‌కి రావాలా?" విసుక్కున్నాడు మూన్.

"కానిస్టేబుల్ కోరికెందుకు కాదనాలి కినిగా సైకిల్ మలుపుతిప్పాడు సన్.

"నీళ్ళు తీవ్రవాదులని అనుమానంగా వుందిసార్. వాళ్ళు ధరించిన డ్రెస్ చూడండి ఎరుపు, ఆ మొహాలుకూడా నిర్లక్ష్యంగా, పొగరుగా కనిపిస్తున్నాయి. స్టేషన్ దగ్గరికి పదమనగానే పార్కు దగ్గర కన్నంత పడదాగా వచ్చారు...పిచ్చివన్నానులు. ఏదో ఒక రీజన్ చెప్పి బొక్కలోకి తోసేద్దాం దొంగనాయాళ్ళని" ఎస్సైతో గుసగుసలాడాడు కానిస్టేబుల్.

* * * * * *

"వర్షం ఆగిపోయింది, అమావాస్య గడచి పౌర్ణమి మొదలవ్వబోతోంది. మన డ్యూటీకి వేళయింది ఎలా?" వరండాలో నిలబడి దిగాలుపడిపోయాడు మూన్. (వైట్‌డ్రెస్ కావడంతో అతన్ని అరెస్టు చేయలేదు.)

"నన్ను బంధిస్తే నష్టం నీకే! నువ్వెందుకు హైరానాపడతావ్? ఎంచక్కా జైలు వూచల్ని లెక్కెట్టుకుంటూ కమ్మగా ఘుమఘుమలాడే వప్పుచారుతో పుల్లుకొట్టేసి కాలం గడిపేస్తాను. కావాలంటే నువ్వెళ్ళిపో!"

"నువ్వులేని నా బ్రతుకులో వెలుతురేలేదు. అంత నిర్దయగా మాట్లాడకు సూర్యా! నేనొక్కడ్ని తిరిగివెళ్ళి మాత్రం ఏంచెయ్యగలను? నువ్వెక్కడుంటే నేనూ అక్కడే ఉంటాను" ఆవేశంగా మాట్లాడ్డమేకాదు విజాయితీగా వెళ్ళి బలవంతంగా అరెస్ట్ చేయించుకొని సన్ ఉన్న సెల్‌లోకే వచ్చాడు మూన్.

అక్కడ తార అంతా వెదుకుతోంది.

ఎక్కడా కనిపించలేదు.

రిపోర్టిద్దామని సురాధిపతి భవనం చేరుకొంది.

పగలూ, రాత్రి తేడా లేకుండా 'వైట్‌క్లబ్బు'లోనే గడుపుతున్నాడని శచీదేవి బాధపడటం చెప్పింది.

రంభ, ఊర్వశి, మేనకలను ఉద్యోగాల్లోంచి తీసేశారట!

వాళ్ళస్థానంలోనే కొత్తవాళ్ళను (సిల్క్‌స్మిత, అనూరాధ, డిస్కోశాంతి) అపాయింట్ చేసార్ట? అప్పటినుండి ఇంద్రుడికళ్ళు నృత్యానందానికి తప్ప మరి దేనికీ అంధాలయ్యాయట!

విషయాలన్నీ విని విస్తుపోయింది తార.

పూర్వంలాగ దేవతల్లో ప్రతి సమస్యకు గుంపులు గుంపులుగా కూడి శ్రీమన్నారాయణుడి దగ్గరికి పరిగెత్తే అలవాటు తప్పిపోయింది. ఇప్పుడు ఎవరి దారి వాళ్ళే చూసుకొంటున్నారు. గత్యంతరం లేని తార ధైర్యం కూడదీసుకొని ఒంటరిగా ప్రయాణమైంది. వాళ్ళద్దర్ని వెదకటానికి.

* * * * * * * *

బెయిల్ మీద విడిపించుకొద్దామని వచ్చిన తారకి ఒక కండిషన్ పెట్టారు.

"చూడమ్మా... ఆ పొడుగాటి వ్యక్తి ఇంకెప్పుడు రెడ్‌డ్రెస్ వేసుకోనని హామీ యిస్తే ... మాకేం అభ్యంతరం లేదు."

"ఈ దేశంలో ఎందరు ఎర్రని దుస్తులేసుకోవడం లేదు ఎస్సైగారూ?!" శాంతంగా ప్రశ్నించింది కరక్టే!... తెల్లగా పూసినవన్నీ మల్లెపూలూ, ఎర్రగా పూసినవన్నీ అగ్నిపూలూ కారు. కానీ... ఆ మనిషిని చూడగానే... ఎర్రడ్రెస్ చూడగానే... ఎర్రడ్రెస్ కలుక్కుమనగానే, గుండెలు గుబుక్కుమంటాయి విప్లవ నాయకుడేమోనని. నాకోసం కాదు, నీ మంచికే చెబుతున్నాను, అనవసరంగా చిక్కుల్లో పడతారు."

ఎక్కువ తర్కానికి దిగకుండా సరేనంది తార.

* * * * * * *

'హెవెన్ ఎక్స్‌ప్రెస్ కొద్దినిమిషాల్లో కదలబోతోందన్న ఎనౌన్సర్ గొంతు వినిపించగానే తోటి దేవతలకు చూపించాలనే ఉబలాటంతో అవీ యివీ కొనుక్కొంటున్న తార హడావుడిగా పరిగెత్తుకొచ్చింది.

ప్లాట్‌ఫాం బెంచ్‌మీద ముద్దుల్లా కూర్చున్న ఇద్దర్నీ చిరాగ్గా చూసింది. "ప్లీజ్ మీరిద్దరూ వెళ్ళిపోండి. నేనిక్కడే ఉండదలచుకొన్నాను" స్థిరంగా అన్నాడు.

"మైడియర్ ఫ్రెండ్! మ్యారేజ్‌మీద మంచి నీ మనసంతా మళ్ళినట్టుంది. మూడీగా ఉన్నావ్. ఇంతకంటే బ్యూటీక్వీన్స్ మన స్వర్గంలోనే ఉన్నారు. ప్లీజ్ నా మాటకూడా విను" అభ్యర్థించాడు చంద్రుడు.

"పెళ్ళి చేసుకోవడం, పిల్లల్ని కనడం అందరూ చేసేదే. అదేం ఆగదు. నా లైఫ్‌లో శాటిస్‌ఫాక్షన్ కలిగించే పనేదైన చెయ్యాలనుంది. ఇన్నాళ్ళు ఈ లోకానికి వెలుగునిచ్చి నేనెంతో మేలు చేసాననుకొన్నాను. కానీ వీళ్ళ మనస్సుల్లో ఉన్న చీకటిని, కల్మషాన్ని, కుతంత్రాన్ని పారదోలలేక పోయాను..."

"దానికి సాక్ష్యంగా ప్రపంచం నిండా పేరుకొన్న దరిద్రం, పేదవాడ్ని కొల్లగొట్టి ఇంకా పేదవాడ్ని చేసి ధనవంతులు ఇంకా ధనవంతులవుతున్న వైనం..."

"అంతరాల్లేకుండా వెలుతురు ప్రసరింప చేయగలిగిన నేను ఆర్థిక సమానత్వం సాధించకుండా మన లోకానికి తిరిగి రాను" ప్రతిన బూనాడు సూర్యుడు.

పరిస్థితుల కనుగుణంగా స్పందించడం... వ్యక్తుల నైజం.

'ప్లాట్‌ఫారం వాతావరణంలో అతన్నింతసేపు కూర్చోబెట్టటం ఎంత పొరపాటయ్యింది?' బాధపడింది తార.

"హలో!" పలకరించిందో యువతి.

"హలో!" పరిచయంలేని దేశంలో పలకరింపు విని తడబడకుండా విష్ చేశాడు. "కొత్తవాళ్ళలా కనిపిస్తున్నారు. మీ పేరు?" టాప్ టూ బోటమ్ పరికించి చూస్తూ అంది.

"అవును. మాది ఆంధ్రా కాదులెండి., మై నేమ్ ఈజ్ సూర్య... లైటింగ్ టెక్నాలజీలో స్పెషలియర్ చదువుతున్నాను. అతను నా క్లాస్‌మేట్ చంద్రం. హి ఈజ్ మిస్టర్ చంద్రం"

అడిగిన దానికన్నా ఎక్కువ వివరాలే అందించి "మీ పేరు?" అడిగాడు.

"నా పేరా? వై?" మందహాసం చేసి వెళ్ళిపోయింది.

"చంద్రా మనం లేకపోయినా భూలోకవాసులకు ట్రబుల్ లేనట్టుందే!?" పట్టపగల్లా వెలుగుతున్న లైట్లను చూస్తూ సందేహం వెలిబుచ్చాడు సూర్య.

"ఆ... వీళ్ళబొంద! కొన్ని రోజులిలాగే వైభోగాన్ననుభవిస్తారు. తర్వాత... పవర్ కట్



మొదలవుతుంది. అయినా...
చంద్రులేమయ్యారా అని ఓ వైపు సైం
అన్వేషిస్తూనే ఉన్నారు." అంది తార.

"ఎవరో మనల్ని వెంబడిస్తున్నారు. క
కమాన్!" గాలిలో డైవ్ చేశాడు
సూర్య శాస్త్రజ్ఞుల
బృందం జెట్ వేగంతో
దూసుకొస్తోంది... వెలుగు
వీరుల్ని పట్టుకోటానికి.

"క్విక్... క్విక్..."
వెనుకబడ్డ తార
చేయందిపుచ్చుకొన్నాడు
చంద్ర కాని సత్తువ కొద్దీ
పరిగెత్తి నిలబడి పోయారు ముగ్గురూ.

ఎదురుగా సముద్రం...

దగ్గరవుతున్న శత్రువులు...

ఆలోచించకుండా బుడుంగుమని సముద్రంలో మునిగేశారు.

మునిగిన వాళ్ళు మరి తేలకపోవడంతో నిరాశగా వెనక్కి తిరిగారు మేధావులు.

గండం గడిచిందని ఊపిరి పీల్చుకొని మళ్ళీ తమ తమ డ్యూటీలకి హాజరయ్యారు అంతా
లేకపోతే విద్యుచ్ఛక్తిని వినియోగించడం
రాను రాను దుర్లభమై
మానవులంతా
తిట్టుకొంటున్నారు.